APTEL/25/A2844

# క్రైం కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం    తెలుగు దిన పత్రిక

సంపుటి : 01    సంచిక : 42    క్రిష్ణా, గురువారం 06- 11 - 2025    పేజిలు : 4    వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


# జగన్ పర్యటనలో పోలీసులతో వాగ్వాదం...

## వైసీపీ నేతలపై కేసు నమోదు

**పామర్రు, క్రైమ్ కౌంటర్ న్యూస్ ,నవంబర్ 05 క్రిష్ణా :** కృష్ణాజిల్లా పామర్రు మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ పై కేసు నమోదు జగన్ పర్యటనలో పోలీసుల విధులకు ఆటంకం కలిగించారని ఆరోపణ హైవేపై ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి పోలీసులతో వాగ్వాదం పామర్రు మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత కైలే అనిల్ కుమార్‌తో పాటు మరికొందరు వైసీపీ నాయకులపై పోలీసులు కేసు నమోదు చేశారు. వైసీపీ అధినేత జగన్ పర్యటన సందర్భంగా పోలీసుల విధులకు ఆటంకం కలిగించి, నిబంధనలు ఉల్లంఘించారన్న ఆరోపణలపై కృష్ణా జిల్లా పమిడిముక్కల పోలీస్ స్టేషన్‌లో ఈ కేసు నమోదైంది.కేసు వివరాల్లోకి వెళితే, నిన్న జగన్ పర్యటనలో భాగంగా పమిడిముక్కల మండలం గోపువానిపాలెం వద్ద జాతీయ రహదారిపై ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చూడాలని సీఐ చిట్టిబాబు వైకాపా నేతలను కోరారు. అయితే, ఆ సమయంలో కైలే అనిల్ కుమార్, ఇతర నేతలు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. తమ ఇష్టప్రకారం చేస్తామంటూ పోలీసుల సూచనలను తోసిపుచ్చినట్టు ఆరోపణ.ఈ ఘటనను తీవ్రంగా పరిగణించిన పోలీసులు, ప్రభుత్వ విధులకు ఆటంకం కలిగించారనే



అభియోగంపై మాజీ ఎమ్మెల్యే అనిల్ కుమార్ సహా పలువురిపై కేసు నమోదు చేశారు. ఈ ఘటనకు సంబంధించిన డ్రోన్ విజువల్స్‌ను పరిశీలిస్తున్నామని, వాటి ఆధారంగా వాగ్వాదానికి దిగిన మిగతా వారిని కూడా గుర్తించి కేసులు నమోదు చేస్తామని సీఐ చిట్టిబాబు స్పష్టం చేశారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన కాగిత











**పెడన,(క్రైమ్ కౌంటర్ న్యూస్ ,నవంబర్ 05** పెడన నియోజవర్గం గూడూరు మండలం గూడూరు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన పెడన ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తూ. రైతును రాజును చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నారని పెడన నియోజకవర్గహొఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని, రైతులు తమ పంటను ప్రభుత్వానికే అమ్మాలని సూచించారు.రైతులు శ్రమించి పండించిన ప్రతి ధాన్యాన్ని ప్రభుత్వం పూర్తిగా కొనుగోలు చేస్తుందని తెలిపారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఎవరూ ఇబ్బందులు పడకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తామని తెలిపారు.రైతుకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.రైతులు దళారులకు ధాన్యం అమ్మి మోసపోకుండా, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్మి గిట్టుబాటు ధర పొందాలని ఎమ్మెల్యే గారు సూచించారు. ధాన్యం మిల్లుకు వెళ్లిన 48 గంటల్లో ర

## తుఫాన్ ప్రభావంతో మరణించిన కొయ్య సుబ్బారావు కుటుంబానికి ప్రభుత్వం ఐదు లక్షలు ఆర్థిక సాయం ప్రకటించింది.



**పెడన,(క్రైమ్ కౌంటర్ న్యూస్ ,నవంబర్ 05** పెడన నియోజకవర్గం కృత్తివెన్ను మండలం కృత్తివెన్ను గ్రామంలో మొంథా తుఫాన్ ప్రభావం వల్ల కొయ్య సుబ్బారావు మరణించగా వారి కుటుంబానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ప్రకటించింది మరణించిన వ్యక్తి కుటుంబానికీ పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ చెక్కును అందించడం జరిగింది. ప్రకృతి వైపరీత్యాల్లో సైతం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , యువ నాయకులు మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు అన్ని విధాల అండగా నిలిచిందని, మొంతా తుఫాన్ నేపధ్యంలో తీసుకున్న ముందస్తు చర్యల వల్ల ప్రజలకు ఎంతో మేలు చేయగలిగామని, ప్రభుత్వం తీసుకున్న ముందస్తు చర్యల పట్ల ప్రజలు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారనిఎమ్మెల్యే అన్నారు.

## త్వరలో డ్రైనేజ్ సమస్యకు ఎస్ టి పి (సేవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్)ల ద్వారా పరిష్కారం






**పెడన,(క్రైమ్ కౌంటర్ న్యూస్ ,నవంబర్ 05** పెడన పట్టణంలో డ్రైనేజ్ సమస్య తీవ్రంగా ఉన్న నేపథ్యంలో పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ మరియు రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాల రావు డ్రైనేజ్ సమస్య పరిష్కారం కొరకు అవసరమైన నిధులను సిఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్) ఫండ్స్ ద్వారా సేకరించుటకు గౌరవ పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి కి ప్రతిపాదనలను అందజేయుట జరిగింది . ఈ సందర్భంగా గౌరవ పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి పెడన పట్టణం విచ్చేసి ప్రజాప్రతినిధులు, అధికారులతో 3 ప్రాంతాలలో సేవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ లు ఏర్పాటు నిమిత్తం ప్రత్యేక సమావేశం ను ఏర్పాటు చేసివున్నారు.

ఈ నేపథ్యంలో హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులు బుధవారం పెడన పట్టణంలో పర్యటించి డ్రైనేజ్ సమస్య పరిష్కారం కొరకు అవసరమైన సేవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ఏర్పాటుకు ఉన్న ప్రభుత్వ స్థలాలను అక్కడ ఉన్న డ్రైనేజ్ పరిస్థితులను పరిశీలించారు. త్వరలోనే సేవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ (ఎస్ టి పి) లు ఏర్పాటు కు అవసరమైన నిధులు సిఎస్ఆర్ ఫండ్స్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్) హిందూస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ వారి ద్వారా విడుదలకు అవకాశం ఉందని బొడ్డు వేణుగోపాలరావు తెలిపారు.



**ఏలూరు జిల్లా ముదినేపల్లి::::క్రైం కౌంటర్ న్యూస్ ప్రతినిధి::::** శింగరాయపాలెం చేవూరిపాలెం సెంటర్లో వేంచేసియున్న శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఈ రోజు శ్రీ స్వామి వారి హుండీలను తెరిచి లెక్కించగా 134 రోజులకు గాను రూ,,13,79,953/-మరియు అన్నదానము రూ,,174,578/- మొత్తము 15,54,531/-ఆదాయం మరియు వెండి 750 గ్రాములు బంగారం 2.500 మిల్లి గ్రాములు వచ్చిందని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ మరియు కార్య నిర్వహణ అధికారి ఆర్ గంగా శ్రీదేవి, తెలియజేశారు ఈ కార్యక్రమానికి మావుళ్ళమ్మ దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్,బి. మహాలక్ష్మి, నగేష్, సింగరాయపాలెం గ్రామస్తులు బొంగు రవికుమార్ , శ్రీహరిపురం సర్పంచి పరసా విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.




**ఎన్టీఆర్ జిల్లా,విజయవాడ రూరల్, నవంబర్ 05,(బ్యూరో చీఫ్ సల్మాన్):** ఎనికేపాడులోని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్టీఐహెచ్) స్పోక్ కార్యాలయాన్ని బుధవారం నాడు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ సందర్శించారు. స్పోక్ ద్వారా కొనసాగుతున్న ఇంక్యుబేషన్, ఇన్నోవేషన్ కార్యక్రమాలను సమీక్షించారు. ప్రతి శు క్రవారం నిర్వహించే ఫ్యూచర్ ఫౌండర్స్ (ప్రీ-ఇంక్యుబేషన్ ప్రోగ్రామ్), లీడర్స్ లెన్స్ కార్యక్రమాల గురించి స్పోక్ బృందం కలెక్టర్ లక్ష్మీశకు వివరించింది. ప్రారంభ దశ వ్యవస్థాపకులు, స్థానిక వ్యాపారాలను శక్తివంతం చేయడం లక్ష్యంగా త్వరలో ప్రారంభించనున్న స్పార్క్ (ఎక్స్‌ప్లోరేషన్ ప్రోగ్రామ్), రైజ్-అప్ ఎంఎస్ఎంఈ ప్రోగ్రామ్ గురించి కూడా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా ఒక కుటుంబం - ఒక పారిశ్రామికవేత్త లక్ష్యాల సాధనకు కృషిచేయాలని సూచించారు. వ్యాపారం, వాణిజ్యం పరంగా పరిశ్రమల స్థాపనకు మంచి అవకాశాలున్న ఆలోచనలను గుర్తించేందుకు అవుట్ రీచ్ కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. విద్యాసంస్థల్లోని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని, కొత్త ఆవిష్కరణలకు చేయూత ఇవ్వాలని పేర్కొన్నారు.సమావేశంలో ఆర్టీఐహెచ్ (విజయవాడ) సీఈవో జి.కృష్ణన్, ఇంక్యుబేషన్ హెడ్ డి.రవితేజ, బృంద సభ్యులు నందన్, హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

# మంగినపూడి బీచ్ లో సముద్రునికి ప్రత్యేక పూజలు మంత్రి కొల్లు రవీంద్ర









**మచిలీపట్నం,క్రైమ్ కౌంటర్ న్యూస్ నవంబర్ 5** కార్తీక పౌర్ణమి సందర్భంగా మంగినపూడి బీచ్ లో శ్రీపాండురంగ స్వామి దేవస్థానంలో భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించామని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.
కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని బుధవారం తెల్లవారుజామున 5 గంటలకే మంత్రివర్యులు మంగినపూడి బీచ్ లో ప్రముఖ వేద పండితులు విష్ణుబొట్ల సూర్యనారాయణశర్మ ఆధ్వర్యంలోబిసముద్రునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.
పంచమ వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య కాగడాతో సముద్ర దీపం వెలిగించి, పసుపు, కుంకుమ పూలు, హారతులతో సముద్రునికి స్వాగతం పలికారు.
స్వయంగా మంత్రి భక్తులందరితో కలిసి పవిత్ర సముద్ర స్నానమాచరించి స్నాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.
అనంతరం మంత్రివర్యులు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ కార్తీక మాసం భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఎంతో పవిత్రమైన మాసమన్నారు.
కార్తీక మాసంలో భక్తులందరూ ఉపవాసాలు, దీపారాధనలు చేయడం ఆనవాయితీ అన్నారు.
కార్తీక పౌర్ణమికి ఒక ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఆ రోజున నోములు నోచుకోవడం, నది, సముద్ర స్నానాలు చేయడం జరుగుతుందన్నారు.
ప్రతి ఒక్కరూ వచ్చి వారి సాంప్రదాయం ప్రకారం సముద్రతీరంలో దీపారాధన చేయడం ఆనవాయితీగా వస్తోందన్నారు.
దాంట్లో భాగంగానే మంగినపూడి బీచ్ లో లక్షలాది మంది భక్తులు పౌర్ణమి రోజున స్నానమాచరించడం ఆనవాయితీగా వస్తున్న సంస్కృతి అన్నారు.
దానికి తోడుగా కాశీలో గంగానది తీరంలో గంగా హారతి కార్యక్రమం ప్రతిరోజు జరుపుతారని, అదేవిధంగా మంగినపూడి బీచ్ లో కూడా సముద్ర హారతిని పవిత్రమైన పౌర్ణమి రోజున ఏర్పాటు చేశామన్నారు.
రుత్వికులు చాలా సాంప్రదాయాలతో ,నియమనిష్టలతో సముద్రునికి హారతి ఇచ్చి దీపాన్ని వెలిగించి సముద్ర స్నానాలు ప్రారంభించుకున్నామన్నారు.
ఒక చక్కటి సాంప్రదాయానికి శ్రీకారం చుట్టినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు.
సూర్యచంద్రులు సముద్రానికి ఒక ప్రత్యేక కార్యక్రమం చాలా అద్భుతంగా ఉందన్నారు.
పెద్ద ఎత్తున భక్తులు మంగినపూడి బీచ్ కు వచ్చారన్నారు.
మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుతూ ఇలాంటి కార్యక్రమాలను చేయడం ద్వారా ప్రజల్లో ఒక నూతన ఉత్తేజానికి శ్రీకారం చుట్టినట్లు అవుతుందన్నారు.
రాష్ట్ర ముఖ్యమంత్రి టూరిజాన్ని మన సంస్కృతి ప్రతిబింబిస్తూ ఉత్సాహపరిచే విధంగా ఆహ్లాదకరమైన వాతావరణాన్ని సృష్టించే విధంగా తీసుకుంటున్నారన్నారు.
మచిలీపట్నంలో శ్రీ పాండురంగ స్వామి ఉత్సవాలను కార్తీకమాసంలో గత అక్టోబర్ నెల 30 వ తేదీ నుండి.
మొదలయ్యాయన్నారు.
రథోత్సవము, తెప్పోత్సవము అంగరంగ వైభవంగా జరుపుకున్నామన్నారు.
ఈ ఉత్సవాలకు, బీచ్కు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేశామని, పోలీస్ సిబ్బంది రాకపోకలను నియంత్రించడం, వివిధ ప్రభుత్వ శాఖల విభాగాలను భక్తుల సౌకర్యం కోసం ఏర్పాటు చేశామన్నారు.
ముఖ్యంగా చిన్నపిల్లలకు వేడివేడి పాలు ఇవ్వడంతో పాటు వారు తప్పిపోకుండా వారి చేతులకు ట్యాగులు తగిలించే ఏర్పాట్లు చేశామన్నారు.
వచ్చిన భక్తులకు దేవాదాయ శాఖ ద్వారా ప్రముఖ దేవాలయాల నుండి పులిహోర ప్రసాదాలను పంపిణీ చేస్తున్నామన్నారు.
చెత్తాచెదారాలు లేకుండా పారిశుధ్యం నిర్వహణ, మహిళలకు బట్టలు మార్చుకునే ప్రత్యేక గదులు, మరుగుదొడ్లు, 3 లక్షల మంచినీటి ప్యాకెట్లను ఏర్పాటు చేశామన్నారు. ఎంతమంది భక్తులు వచ్చిన ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు సజావుగా చేశామన్నారు.
గుంటూరు హైదరాబాదు తదితర దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు కూడా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.
ఇంతటి చక్కటి కార్యక్రమంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి ముఖ్యంగా అధికారులు అందరికీ అభినందనలతో పాటు కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు.
తదుపరి మంత్రివర్యులు టపాకుల తుపాకితో గాలిలో పేల్చి బాణాసంచాను కాల్చే కార్యక్రమాన్ని ప్రారంభించారు.
అనంతరం మంత్రివర్యులు బీచ్ ఒడ్డున ఉన్న భక్తులతో బాగున్నారా అంటూ కాసేపు ముచ్చటించి వారి యోగక్షేమాలను, ఎక్కడి నుండి వచ్చారని, ఏర్పాట్లు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు.
సముద్ర తీరాన ఉన్న శివలింగానికి మంత్రివర్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.
తదుపరి మంత్రివర్యులు ఐసిడిఎస్ విభాగాన్ని సందర్శించి అక్కడ చిన్న పిల్లలకు వేడివేడి పాలు అందజేశారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విభాగంలో మంత్రివర్యులు పులిహోర ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించి తాను కూడా స్వీకరించారు.
తదనంతరం శ్రీ దత్త రామేశ్వరాలయం సందర్శించి శ్రీ నగరేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.
భక్తులతో కిటకిటలాడిన బీచ్, రామేశ్వరాలయం
మంగినపూడి బీచ్, శ్రీ దత్త రామేశ్వరాలయం బుధవారం తెల్లవారుజామున నుండే భక్తజన సందోహంతో కిటకిటలాడాయి.
తెల్లవారి నుంచి భక్తి గీతాలు, ఓం నమ:శ్శివాయ నామస్మరణతో ప్రాంగణమంతా మారుమోగాయి.
చీకటిలో కూడా స్పష్టంగా కనిపించే విధంగా జిల్లా యంత్రాంగం పెద్ద ఎత్తున ఫ్లడ్లైట్లు, వాచ్ టవర్లు
గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు చేసింది.
సముద్రం లోపలికి వెళ్లకుండా ప్రమాదాల నివారణకు గుంజలు పాతి భారీకేడ్లు కట్టుదిట్టంగా ఏర్పాటు చేశారు.
ఎస్డీఆర్ ఎఫ్ దళాలు లైఫ్ బాయ్ లతో సిద్ధంగా ఉండి విధులు నిర్వహించాయి.
పబ్లిక్ అడ్రస్ సిస్టం ద్వారా ఎప్పటికప్పుడు భక్తులకు జాగ్రత్తలు పాటించాలని తెలియజేస్తూ అప్రమత్తం చేశారు.భక్తుల కోసం తాత్కాలిక మరుగుదొడ్లు, ముఖ్యంగా మహిళల కోసం దుస్తులు మార్చుకొను గదులు ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు.
ఏదైనా ప్రమాదాలు జరిగితే వెంటనే భక్తులను కాపాడేందుకు గజ ఈతగాళ్లను, పడవలు, లైవ్ బాయిలు, లైఫ్ జాకెట్లతో సిద్ధంగా ఉంచారు.
గతంలో ఎన్నడూ లేని విధంగా తొలిసారిగా 5 మంది వేదపండితులతో మంత్రోచ్చారణల మధ్య సముద్రునికి హారతి నిర్వహించారు.
సముద్ర హారతిని దర్శించుకుని భక్తులు ఎంతగానో భక్తిపారవశ్యం పొందారు.
సముద్రుడు కరుణాసాగరుడుగా భక్తుల యెడల కరుణ చూపి కాపాడాలని కోరుతూ పండితులు ఆరాధించారు.
దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ప్రముఖ దేవస్థానాలు నుంచి తీసుకుని వచ్చిన పులిహోర ప్రసాదాన్ని భక్తులందరికీ పంపిణీ చేశారు.
ఐసిడిఎస్ ఆధ్వర్యంలో చిన్న పిల్లలకు వేడివేడి పాలు అందించడంతోపాటు వారు తప్పిపోకుండా చేతులకు ట్యాగులు వేశారు.
వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు.
ఆర్డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో భక్తులకు ఉచితంగా మంచినీటి ప్యాకెట్లను సరఫరా చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి వివి నాయుడు, జిల్లా పర్యాటక అధికారి రామ్ లక్ష్మణ్, డి.ఎస్.పి. సిహెచ్ రాజా ,తహసిల్దారు నాగభూషణం, ఎంపీడీవో వెంకటేష్, అర్బన్ బ్యాంకు చైర్మన్ దిలీప్ కుమార్, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పివి ఫణి కుమార్, మెరైన్ ఎస్ఐ సుభాష్ చంద్రబోస్, విద్యుత్ శాఖ ఏఈ రామకృష్ణ, జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మునిసిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, తదితర అధికారులు అనధికారులు విరివిగా భక్తులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణులకు అన్ని విధాలుగా అండగా ఉంటాం.

## బ్రాహ్మణుల అభివృద్ధి, సంక్షేమానికి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది..




**మచిలీపట్నం, క్రైమ్ కౌంటర్ న్యూస్ ,నవంబర్ 05 క్రిష్ణా :** పార్టీలో కష్టపడి పని చేసే వారికి పదవులు వస్తాయి అనడానికి నిదర్శనమే పి. వి. ఫణి కుమార్ కు రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ లో రాష్ట్ర డైరెక్టర్ పదవి దక్కడం – రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర..
రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ నందు రాష్ట్ర డైరెక్టర్ గా పి. వి. ఫణి కుమారు ను నియమించిన ఉత్తర్వుల ను బుధవారం మచిలీపట్నం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు మంత్రి కొల్లు రవీంద్ర పి. వి ఫణి కుమార్ కు అందజేయగా, మంత్రి కొల్లు రవీంద్ర, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకుడు, కొనకళ్ళ జగన్నాధ రావు (బుల్లయ్య) లను పి. వి. ఫణి కుమార్ తో పాటుగా మార్కెట్ యార్డ్ చైర్మన్, కుంచే నాని, మాజీ మున్సిపల్ చైర్మన్, మోటమర్రి వెంకట బాబా ప్రసాద్, జనసేన నాయకుడు, గడ్డం రాజు,
బ్రాహ్మణ సంఘం నాయకులు, డాక్టర్ బృందావనం ధన్వంతరి ఆచార్య, మార్కెట్ యార్డ్ డైరెక్టర్, చోడవరపు లక్ష్మీ ప్రసూన, న్యాయవాది, సర్వా లలిత కుమారి, వేమూరి పవన్ కుమార్ శర్మ, లొల్ల కుటుంబ శాస్త్రి, తంగిరాల మిధున వ్యాస్, భవిష్య,
కాళీపట్నపు రఘు, నిమ్మ గడ్డ శ్రీధర్ తదితరులు గజమాలతో ఘనంగా సత్కరించి, వేద పండితులు వేదమంత్రాలతో మంత్రి కొల్లు రవీంద్రను, టిడిపి రాష్ట్ర నాయకుడు, కొనకళ్ళ జగన్నాధ రావు (బుల్లయ్య) లను ఆశీర్వదించారు..
ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ బ్రాహ్మణులకు చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది అన్నారు. లోక సమస్త సుఖినోభవంతు అంటూ దీవించే బ్రాహ్మణులలో చాలామంది ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అటువంటి నిరుపేద బ్రాహ్మణులకు బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ ద్వారా సహాయ సహకారాలు అందిస్తాము అన్నారు.
చంద్రబాబు నాయుడు ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం దేవాలయాలలో అర్చకుల జీతాలు పెంచి, ప్రతి దేవాలయంలోనూ అర్చకుడితోపాటు ఒక బ్రాహ్మణుడిని కమిటీలోకి తీసుకోవడం జరిగింది అన్నారు.
బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ కు రాష్ట్ర డైరెక్టర్ గా నియమింపబడిన పి. వి. ఫణి కుమార్ రాష్ట్రంలోని బ్రాహ్మణుల సమస్యలు తెలుసుకుని తమ దృష్టికి ఆ సమస్యలను తీసుకువస్తే వెంటనే ఆ సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తామని మంత్రి కొల్లు రవీంద్ర బ్రాహ్మణ సంఘం నాయకులకు హామీ ఇచ్చారు.
గత వైసీపీ ప్రభుత్వంలో నిర్వీర్యం కాబడిన బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ కు పూర్వవైభవం తీసుకువచ్చి నిరుపేద బ్రాహ్మణులను ఆదుకుంటాము అన్నారు.
బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్, పి. వి. ఫణి కుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్, బుచ్చి రాంప్రసాద్ తో పర్యటించి, రాష్ట్రంలోని బ్రాహ్మణుల సమస్యలను తెలుసుకుని ఆ సమస్యలను మంత్రి కొల్లు రవీంద్ర ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాము అన్నారు.
బ్రాహ్మణ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ ద్వారా గ్రూపు లోన్లు ఇవ్వడం జరుగు తోందని ఈ అవకాశాన్ని బ్రాహ్మణులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.
త్వరలోనే బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ ద్వారా గత టిడిపి ప్రభుత్వంలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్, బుచ్చి రాంప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లి ఆ పథకాలు అమలు చేసేలా చేయాలని కోరతాము అన్నారు.
తనకు బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ లో రాష్ట్ర డైరెక్టర్ గా అవకాశం కల్పించిన మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఆర్టీసీ చైర్మన్, కొనకళ్ళ నారాయణరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, గొర్రె పాటి గోపీచంద్, కృష్ణా జిల్లాలోని శాసనసభ్యులకు, మచిలీపట్నం నియోజకవర్గం జనసేన ఇన్చార్జి, బండి రామకృష్ణ, మచిలీపట్నం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్, సోడిశెట్టి బాలాజీ రావు తదితర కూటమి నాయకులు, కార్యకర్తలకు పి. వి. ఫణి కుమార్ కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు..

# పశుమాంసం విక్రయశాలలపై దాడులు

నగరంలో అనధికారికంగా నిర్వహిస్తున్న పశువధశాలల (కబేళాలు)పై జీవీఎంసీ ప్రజారోగ్య విభాగం అధికారులు బుధవారం దాడులు నిర్వహించారు. ఆరిలోవ, రైల్వేన్యూకాలనీ, గాజువాక, వన్టౌన్ తదితర ప్రాంతాల్లో గోవులను వధించి, మాంసాన్ని నగరంలోని దుకాణాలతో పాటు ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేస్తుండడంపై బుధవారం 'గోవధ' శీర్షికన 'ఆంధ్రజ్యోతి'లో కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. దీనిపై స్పందించిన జీవీఎంసీ ప్రధాన పశు వైద్యాధికారి డాక్టర్ రవిరాజు తన సిబ్బందితో ఆరిలోవలో తనిఖీలు చేశారు. ఉదయం ఏడు గంటలకే అధికారులు వెళ్లడంతో కబేళాలు నిర్వహిస్తున్న గోడౌన్లు అన్నీ మూసివేసి ఉన్నాయి. పశు మాంసం విక్రయించే ఐదు దుకాణాల్లో తనిఖీ చేయగా సుమారు 600 కిలోలు వరకూ ఆవు మాంసం లభ్యమైంది. వారికి ఆ మాంసం ఎక్కడి నుంచి వచ్చిందని అధికారులు ప్రశ్నించారు. తాము పశువులను వధించడం లేదని, ఇతర ప్రాంతాల నుంచి మాంసం వస్తోందని దుకాణదారులు చెప్పారు. ఒక్కో దుకాణానికి రూ.1,500 చొప్పున ఐదు దుకాణాలకు రూ.7,500 జరిమానా విధించారు. సీజ్ చేసిన ఆవు మాంసాన్ని కాపులుప్పాడలోని డంపింగ్ యార్డుకు తరలించి అక్కడ గోతిలో పాతిపెట్టించారు. నగరంలో మారికవలస వద్ద మాత్రమే అధికారిక కబేళా ఉందని, అక్కడ కూడా ఆవులను వధించడం నిషేధమని వ్యాపారులకు డాక్టర్ రవిరాజు వివరించారు.

## రాష్ట్ర స్థాయి బాడీ బిల్డింగ్ పోటీలలో ప్రశాంత్‌కి ప్రథమ స్థానం



**మచిలీపట్నం, క్రైమ్ కౌంటర్ న్యూస్ ,నవంబర్ 05 క్రిష్ణా :** మచిలీపట్నం యువకుడు బీరం శశి నాగ ప్రశాంత్ రాష్ట్ర స్థాయి బాడీ బిల్డింగ్ పోటీలలో ప్రథమ స్థానం దక్కించుకుని పట్టణ గర్వకారణంగా నిలిచాడు. గుంటూరు జిల్లా లక్ష్మీపురంలోని ఎన్టీఆర్ స్టేడియంలో ఆదివారం (నవంబర్ 2న) జరిగిన 2వ మిస్టర్ ఆంధ్ర ఓపెన్ బాడీ బిల్డింగ్ ఛాంపియన్‌షిప్ 2025లో ప్రశాంత్ తన ప్రతిభను చాటుకున్నాడు. 65 కిలోల బరువుతో మెన్స్ ఫిజిక్ విభాగంలో పోటీ పడి ప్రశాంత్ మొదటి స్థానం సాధించాడు. ఈ విజయంతో గోల్డ్ మెడల్, నగదు బహుమతి, ట్రోఫీ షీల్డ్ అందుకున్నాడు. రాష్ట్ర స్థాయిలో సాధించిన ఈ విజయం మచిలీపట్నం యువతలో ఫిట్‌నెస్ మరియు బాడీ బిల్డింగ్ పట్ల ఆసక్తిని మరింత పెంచిందని స్థానిక క్రీడాభిమానులు అభినందించారు.

## ఎన్ హెచ్ 65 విస్తరణ ప్రతిపాదనల్లో మార్పులు అవసరం

**ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ఎలివేటెడ్ కారిడార్ ఉత్తమం**
**ఎన్టీఆర్, కృష్ణ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ జి. లక్ష్మీశ, డి.కె.బాలాజీ**
**ఎన్ హెచ్ 16 తో ఎన్ హెచ్ 65 ను అనుసంధానించండి:**
**ఎమ్మెల్యేలు బోడె ప్రసాద్, గద్దె రామ్మోహన్, వర్ల కుమార్ రాజా**

**విజయవాడ, క్రైమ్ కౌంటర్ న్యూస్ ,నవంబర్ 05 క్రిష్ణా :** ఎన్ హెచ్ 65ను విజయవాడ నుంచి మచిలీపట్నం వరకు ఆరు వరుసలుగా విస్తరించే ప్రతిపాదనల్లో మార్పులు అవసరమని ఎన్టీఆర్, కృష్ణాజిల్లాల కలెక్టర్లు డాక్టర్ జి.లక్ష్మీశ, డి. కె.బాలాజీలు అభిప్రాయపడ్డారు. బుధవారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఎన్టీఆర్, కృష్ణ జిల్లాల కలెక్టర్ల నేతృత్వంలో ఎన్ హెచ్ 65 విస్తరణ ప్రతిపాదనలపై ఉమ్మడి కృష్ణాజిల్లా ప్రజా ప్రతినిధులు, ఎన్ హెచ్ ఎ ఐ, మెట్రో రైల్ అధికారులతో సమావేశం జరిగింది.

ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ మాట్లాడుతూ... ఎన్ హెచ్ 65 విస్తరణకు సంబంధించి మెట్రో అధికారులతో కలిసి మూడు ఆకృతులను (డిజైన్లను) సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రస్తుత ఆకృతి (డిజైన్) లో బెంజ్ సర్కిల్ నుంచి చినఓగిరాల వరకు ఉన్న ట్రాఫిక్ సమస్యపై దృష్టి సారించలేదని చెప్పారు. ప్రతిపాదించిన వెహికల్ అండర్ పాస్ (వి యు సి) లు తక్కువగా ఉన్నాయని, వీటిని పెంచే అవకాశాలపై అధ్యయనం చేయాలన్నారు.

కృష్ణా జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ మాట్లాడుతూ... ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ఎలివేటెడ్ కారిడార్ ఉత్తమమన్నారు. విజయవాడ నగర శివారు ప్రాంతాల నుంచి ట్రాఫిక్ పెరుగుతుందని, పోర్ట్ ట్రాఫిక్ కూడా కలిస్తే మరింత రద్దీగా మారుతుందని, కనుక ఎలివేటెడ్ కారిడార్ పై దృష్టి సారించాలన్నారు. జనావాసాలు



లేని చోట డ్రైనేజీలు నిర్మించలేదని, దీనివల్ల సమస్యల ఉత్పన్నమవుతున్నాయని చెప్పారు. ఓ ఆర్ ఆర్, మెట్రో ప్రాజెక్టులతో ఎన్ హెచ్ 65 విస్తరణను ముడి పెట్ట వద్దన్నారు.

ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, బోడె ప్రసాద్, వర్ల కుమార్ రాజాలు.... ఎన్ హెచ్ 65ను ఎన్ హెచ్ 16 తో అనుసంధానించాలని, దీనికై మూడుచోట్ల రహదారులు నిర్మించాలని సూచించారు. వెహికల్ అండర్పాస్ ల ను పెంచాలని, రహదారి పై వీధిదీపాలను ఏర్పాటు చేయాలని చెప్పారు. కొన్ని అండర్ పాస్ లలో నీరు నిలుస్తోందని దీనిపై ఎన్ హెచ్ ఏఐ అధికారులు దృష్టి సారించాలని చెప్పారు. అన్ని కూడళ్లలో బెల్ మౌత్ లు ఏర్పాటు చేయాలని చెప్పారు.

ఈ సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా సంయుక్త కలెక్టర్ ఎస్.ఇలక్కియ, కృష్ణాజిల్లా సంయుక్త కలెక్టర్ ఎం.నవీన్, ఎన్టీఆర్ జిల్లా రెవెన్యూ అధికారి ఎం.లక్ష్మీ నరసింహం, విజయవాడ ఆర్డిఓ చైతన్య, ఎన్ హెచ్ ఏ ఐ పీడీ విద్యా సాగర్, మెట్రో రైలు, వివిధ శాఖల అధికారులుపాల్గొన్నారు.

## డా.జి సత్యనారాయణ పుట్టినరోజు వేడుకలు...

**ఘనంగా నిర్వహించిన గ్రామీణ వైద్య సంఘ%శీ% నాయకుల..**





**కృష్ణ జిల్లా,గుడివాడ,నవంబర్ 05(క్రైం కౌంటర్ డెస్క్):** గ్రామీణ వైద్య సంఘ నాయకుల ఆధ్వర్యంలో బుధవారం నాడు డా.గోర్జి సత్యనారాయణ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. గుడివాడ లోని అయన స్వగృహంలో వారి సతీమణి డాక్టర్ గోర్జి స్వర్ణ కుమారి సమక్షంలో జన్మదిన వేడుకలను సంఘ నాయకులు నిర్వహించారు. బడుగు బలహీన వర్గాలకు అందుబాటులో వైద్యం అందించే డాక్టర్ గోర్జి అభినందనీయుడని ఆయన తండ్రి గుడివాడ మున్సిపల్ మాజీ చైర్మన్ కీర్తి శేషులు డాక్టర్ గోర్జి సింహాచలం నాయకుడిగా అందరికి గర్వకారణం అని సంఘ నాయకులు అన్నారు. పుట్టినరోజు వేడుకలో నందూరి ఉమాశంకర్, సాగిరాజు ఉదయభాస్కరరాజు, పోలా సింహాచలం, గుదే నాగ చంద్రశేఖర్ (నాని) పంగా ఎర్రన్నాయుడు, చీకుర్తి ప్రదీప్ కుమార్, పోలన సురేష్ బాబు,యర్రపోతు నవీన్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## కార్తీక పౌర్ణమి స్నానాల సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు - జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు, ఐపీఎస్.,










**మచిలీపట్నం, క్రైమ్ కౌంటర్ న్యూస్ ,నవంబర్ 05 క్రిష్ణా :** భక్తులందరూ ఎంతో పవిత్రంగా ఆచరించే కార్తీక పౌర్ణమి సందర్భంగా మచిలీపట్నం మంగినపూడి సముద్ర తీరం వద్ద స్నానమాచరించడానికి అధిక సంఖ్యలో భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉందని ప్రజల భద్రత, సౌకర్యం దృష్ట్యా జిల్లా పోలీస్ యంత్రాంగం పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసింది.

జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు, ఐపీఎస్. ఆదేశాల మేరకు అన్ని పాయింట్లు అదనపు పోలీస్ బలగాలను ఏర్పాటు చేయడంతో పాటు, స్నాన ఘాట్ల వద్ద పబ్లిక్ అడ్రెస్సింగ్ సిస్టం ద్వారా ప్రజలకు సూచనలు అందజేస్తూ, డ్రోన్ కెమెరాల ద్వారా నిరంతర ప్రత్యక్ష పరిశీలన కొనసాగిస్తున్నారు.

ప్రమాదాలు, అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా సమగ్ర పర్యవేక్షణ చేపట్టారు. ఎవరు నూతనకు వెళ్లకుండా మైక్ ద్వారా అనౌన్స్మెంట్ చేస్తూ గజతగాళ్ల ను ఏర్పాటుచేసి ప్రమాదాలు జరిగి ఆస్కారం లేకుండా చర్యలు చేపట్టారు.

ఎక్కడ ట్రాఫిక్ జామ్ ఏర్పడకుండా ట్రాఫిక్ డైవర్షన్ పాయింట్ల ను ఏర్పాటుచేసి కార్లు ద్విచక్ర వాహనాలు కేటాయించిన ప్రదేశాల్లో పార్కింగ్ చేసుకునేలా చర్యలు చేపట్టారు. అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగిస్తూ, ట్రాఫిక్ రద్దీ ఏర్పడకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు.

మహిళలు, చిన్నారులు , వృద్ధుల యొక్క భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రత్యేకంగా మహిళా సిబ్బందిని ఏర్పాటు చేశారు. రాత్రిపూట లైటింగ్, పోలీస్ పహారా వంటి ఏర్పాట్లు సమగ్రంగా చేయబడ్డాయి.

బీచ్ పెట్రోలింగ్ నిర్వహించడానికి ఎ టివి లను వినియోగిస్తూ ప్రజలను నిరంతరం అప్రమత్తం చేయడం జరుగుతుంది.

ప్రజలు పోలీస్ సూచనలు పాటించి సహకరించాలని జిల్లా ఎస్పీ గారు సూచించారు. భక్తులు సురక్షితంగా స్నానాలు ఆచరించి, పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని ఆయన కోరారు.

## భద్రత ప్రమాణాలు పాటించాలి



ఆళ్లగడ్డ, నవంబరు 5( ప్రైవేటు పాఠశాలల యజమానులు బస్సుల భద్రత ప్రమాణాలను తప్పక పాటించాలని మోటార్ వెహికల్ ఇనస్పెక్టర్ నాగేంద్ర అన్నారు. బుధవారం స్థానిక ప్రజ్ఞా డిగ్రీ కళాశాలలో ఆళ్లగడ్డ తాలుకాలోని స్కూల్ బస్సుల యజమానులతో భద్రత ప్రమాణాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వాహనానికి అత్యవసర ద్వారం, 60 కి.మీలకు మించకుండా స్పీడ్ లాక్, ఫైర్ డిటెక్షన, అలారం, అగ్నిమాపక పరికరాలు ఉండేలా చూసు కోవాలన్నారు. కార్యక్రమంలో అపుస్మా అధ్యక్షుడు అమీర్‌బాషా, కరస్పాండెంట్ శ్రీనాథ్ రెడ్డి, శివ, రాజా పాల్గొన్నారు.

## హుకుంపేట ఎంపీపీపై వీగిన అవిశ్వాసం సమావేశానికి హాజరుకాని ఎంపీటీసీ సభ్యులు

హుకుంపేట, నవంబరు 5 స్థానిక ఎంపీపీ కూడ రాజబాబుపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. బుధవారం మండల పరిషత్ కార్యాలయానికి ఎంపీటీసీ సభ్యులు హాజరుకాకపోవడంతో అవిశ్వాస తీర్మానం ప్రతిపాదనను రద్దు చేసినట్టు ఆర్డీవో లోకేశ్వరరావు ప్రకటించారు. మండల పరిషత్‌లో 11 మంది సభ్యులున్నారు. వీరిలో బీజేపీ ఒకరు, టీడీపీ ఇద్దరు, ఇండిపెండెంట్ అభ్యర్థి ఒకరు, మిగిలిన ఎంపీటీసీ సభ్యులు వైసీపీ మద్దతుదారులున్నారు. వీరిలో ఇండిపెండెంట్ అభ్యర్థి ప్రియాంక కొద్దిరోజుల కిందట రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలో అక్టోబరు 10వ తేదీన తొమ్మిది మంది ఎంపీటీసీ సభ్యులు సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్‌కు స్థానిక ఎంపీపీపై అవిశ్వాస తీర్మానం నోటీసు ఇచ్చారు. ఈ క్రమంలో ఈ నెల 5న స్థానిక మండల పరిషత్ కార్యాయంలో నిర్వహించే ప్రత్యేక సమావేశానికి ఎంపీటీసీ సభ్యులు హాజరుకావాలని సబ్ డివిజన్ మేజిస్ట్రేట్ నోటీసులు జారీ చేశారు. అయితే ఎంపీటీసీ సభ్యులు హాజరుకాకపోవడంతో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టలేదని ఆర్డీవో తెలిపారు. ఎంపీపీపై అవిశ్వాస తీర్మానం ఒక్కసారి ప్రవేశ పెట్టడానికే వీలుంటుందని



ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశానికి ఎంపీడీవో రమాదేవి, ఏవో సత్యనారాయణ, స్థానిక ఎస్ఐ సూర్యనారాయణ హాజరయ్యారు.

# ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్టర్ కార్యాలయం లో ఏసీబీ ఆకస్మిక తనిఖీలు..

**రాష్ట్ర వ్యాప్తంగా 100 కు పైగా కార్యాలయాల్లో సోదలు..!**
**లంచం ఇవ్వద్దు లంచాలని ప్రోత్సాహించవద్దు..!**
**అవినీతి నిరోధక శాఖ అధికారి ఏసీబీ - డిఎస్పి, బి వి. సుబ్బారావు.**







**ఎన్టీఆర్ జిల్లా,ఇబ్రహీంపట్నం, నవంబర్ 05,(క్రైం కౌంటర్ డెస్క్)**రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఎస్ఆర్ఓ కార్యాలయాలు ఆకస్మిక తనిఖీలు చేయాలంటూ వచ్చిన ఉన్నతాధికారుల ఆదేశాల మేరకునేడుఇబ్రహీంపట్నంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని తనిఖీ చేయడం జరుగుతుందంటున్న ఏసీబీ శాఖ డిఎస్పీ, బీవీ.సుబ్బారావు

ఇబ్రహీంపట్నంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని తనిఖీ చేస్తున్న ఏసీబీ అధికారులు ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్టర్ గతంలో సస్పెండ్ అయిన సబ్ రిజిస్టర్ అధికారి నాగేశ్వరావు స్థానంలో అదే కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సీనియర్ అసిస్టెంట్ మహమ్మద్ కి ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించడంతో నాగేశ్వరావు స్థానంలో మహమ్మద్ ఇంచార్జ్ గా కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు. కార్యాలయంలో పని చేస్తున్న ప్రైవేటువర్కర్స్ అందర్నీ ప్రత్యేకంగా పేరుపేరునా నమోదు చేసుకొని వారి యొక్క పూర్తి వివరాలు సేకరించరు ఏసీబీ అధికారులు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఇబ్రహీంపట్నంలోని ఎస్.ఆర్.ఓ.లో సర్ప్రైజ్ చెకింగ్ చేయమంటూ ఆదేశాలు రావడంతో అన్ని రికార్డులు సక్రమంగా పరిశీలన చేసి మీడియాకు పూర్తి వివరాలు తెలియచేస్తాం అని ఏసీబీ శాఖ డీఎస్పీ సుబ్బారావు తెలిపారు. సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ముగ్గరు ప్రైవేటు ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నట్లు కొన్ని ఆరోపణలు వచ్చినట్లు వారిలో మహిళా ఉద్యోగులు కూడా ఉన్నట్టు సమాచారం. ప్రైవేటు ఉద్యోగులు అయ్యుండి ప్రతి డాక్యుమెంటు వారే పరిశీలించిన అనంతరం ప్రభుత్వ ఉద్యోగులు జరి చేయాలి అంటూ ప్రభుత్వ ఉద్యోగులకు హుకుం జారీ చేస్తూ ప్రభుత్వ ఉద్యోగులను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు కొంతకాలం క్రితం ఒక ప్రైవేటు ఉద్యోగి వేధింపులనూ సహించలేక కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులు బదిలీలు చేయించుకుని వెళ్లినట్టు ఆరోపణలు బలంగా వచ్చాయి వీటిపై మీ ఉద్దేశం ఏంటి అని మీడియా ప్రశ్నించగా వాటిపై కూడా మేము విచారణ చేస్తాం ప్రైవేట్ ఉద్యోగులను కార్యాలయంలో విధులు నిర్వహించేందుకు నియమించకూడదు ఆ విషయాలు పై కూడా మేము చర్చిస్తాం అని ఆయన అన్నారు.మొత్తం సుమారు 120 సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో తనిఖీలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. రికార్డులు మొత్తం క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత పత్రికల వారికి, మీడియాకి పూర్తి సమాచారం తెలుపుతాం అని అన్నారు.

# ఉక్కులో తనిఖీలు

**నుంచి ఆరుగురు అధికారుల నియామకం**
**ఏటా ఒక్కరోజే...ఈసారి నాలుగు రోజులు**
**భద్రతా లోపాలపై నిశిత పరిశీలన**
**వరుస ప్రమాదాలతో**
**ఉద్యోగ, కార్మిక వర్గాల ఆందోళన**
**ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఆదేశాలు**



స్టీల్‌ప్లాంటులో తొలిసారి ప్రత్యేక తనిఖీలు జరుగుతున్నాయి. గత నాలుగేళ్ల నుంచి ప్లాంటులో నిర్వహణ పనులు ఆగిపోయాయి. నిధుల లేమితో మరమ్మతులు కూడా సరిగా నిర్వహించడం లేదు. ఈ నేపథ్యంలో గత ఏడాది కాలంలో స్టీల్ మెల్టింగ్ షాపు, కోక్ ఓవెన్, సింటర్ ప్లాంటుల్లో ప్రమాదాలు సంభవించాయి. ఎనిమిది మంది మరణించారు. అందులో ఐదుగురు ఉద్యోగులు కాగా మరో ముగ్గురు కాంట్రాక్టు కార్మికులు. ప్రమాదాలపై ఉద్యోగ, కార్మిక వర్గాలు ఆందోళన వ్యక్తంచేయడంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక తనిఖీలు జరిపి నివేదిక ఇవ్వాలని ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ విభాగాన్ని ఆదేశించింది.

ఇప్పటివరకూ ఏడాదికొకసారే తనిఖీలుఎప్పుడు పడితే అప్పుడు తనిఖీలకు రావడం వల్ల సమస్యలు వస్తున్నాయని యాజమాన్యాలు ఆరోపించడంతో ఏడాదికి ఒకసారి మాత్రమే తనిఖీ చేయాలని గతంలో ప్రభుత్వం స్పష్టంచేసింది. ఏ కర్మాగారాన్ని ఎవరు, ఏ తేదీన తనిఖీ చేయాలో సెంట్రల్ ఇన్‌స్పెక్షన్ పోర్టల్ ద్వారా ముందుగానే తెలియజేసేవారు. ఆ అధికారి మాత్రమే వెళ్లి తనిఖీ చేసి లోపాలు గుర్తించి, వాటిని సరిచేసుకోవాలని చెప్పేవారు. ఇలా విశాఖపట్నంలో స్టీల్ ప్లాంటులో కూడా ఏడాదికి ఒకసారే తనిఖీలు జరుగుతున్నాయి.ఆరుగురు అధికారులు...నాలుగు రోజులు

స్టీల్ ప్లాంటు పది వేల ఎకరాల్లో విస్తరించి ఉంది. పదుల సంఖ్యలో విభాగాలు ఉన్నాయి. ఒక్కరోజులో ఒక్క అధికారి అంతా తనిఖీ చేయడం కష్టం. అయినా ఇన్నాళ్లు అలాగే నామమాత్రపు తనిఖీలు చేసుకుంటూ వచ్చారు. ఈసారి ప్రభుత్వం అన్ని విభాగాలు పరీక్షించాలని చెప్పడంతో విశాఖపట్నం జిల్లాలోని ఇద్దరు డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ల (డీసీఎఫ్)తో పాటు శ్రీకాకుళం, విజయనగరం, కాకినాడ నుంచి మరో ఇద్దరేసి డీసీఎఫ్‌లను రప్పించారు. మొత్తం ఆరుగురు అధికారులు కలిసి మంగళవారం నుంచి స్టీల్‌ప్లాంటులో తనిఖీలు చేస్తున్నారు. నాలుగు రోజులు అన్నీ పరిశీలించి అంతా కలసి నివేదిక సమర్పిస్తారు. అందులో లోపాలపై సమీక్షించి, తక్షణమే వాటిని సరిచేయించాలనేది ప్రభుత్వం ఆలోచన. ఇన్నాళ్లూ కాలుష్యంపైనే దృష్టికొన్ని దశాబ్దాలుగా ఫ్యాక్టరీస్ విభాగం స్టీల్ ప్లాంటును తనిఖీలు చేస్తోంది. వారు ఎప్పుడు ఉద్యోగుల భద్రత, యంత్రాల నిర్వహణపై దృష్టి పెట్టలేదు. ప్రతిసారి గాలి నాణ్యత బాగుండాలని, ధూళి రేగకుండా చూడాలని, వ్యర్థ జలాలను శుద్ధి చేయాలనే సూచనలు చేస్తూ వచ్చారు. భారీ ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం జరిగితే...అవి ఎలా జరిగాయి? అని వివరణ మాత్రమే తీసుకునేవారు.

నిర్వహణపైనే ఈసారి తనిఖీలునిధులు లేవనే కారణంతో నాలుగేళ్లుగా ప్లాంటు నిర్వహణను గాలికి వదిలేశారు. సముద్ర తీర ప్రాంతం కావడంతో యంత్రాలు త్వరగా తుప్పుపడతాయి. దానిని ఎప్పటికప్పుడు తొలగించి పెయింట్లు వేయాల్సి ఉంటుంది. అలాగే మరమ్మతుల కోసం కొన్ని విభాగాలను కొంతకాలం మూసేయాలి. విడి భాగాలు అందుబాటులో ఉంచాలి. ప్రస్తుతం ప్లాంటులో ఏ విభాగంలోను విడి భాగాలు లేవు. రా మెటీరియల్ హ్యాండ్లింగ్ ప్లాంటు అత్యంత ప్రమాదకరంగా మారింది. కోక్ ఓవెన్ బ్యాటరీలు పాతవైపోయాయి. ఇలా అన్ని విభాగాల్లో ఇబ్బందులు ఉన్నాయి. ఇవన్నీ ప్రత్యేక తనిఖీల్లో బయటపెడతారా?, లేదా?...అనేది ఇప్పుడు అనుమానంగా ఉంది. ఈ తనిఖీలు పారదర్శకంగా చేయాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# 19వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరుపుకున్నా ఏపీ డాబాల్యూ జె ఎఫ్..

**అంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జర్నలిస్ట్ లకు అండగా ఉంటుంది..**
**జర్నలిస్ట్ అందరు వారి హక్కులను కాపాడుకోవాలి..!**
**- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఆంజనేయులు**







**ఏపీ,విజయవాడ,నవంబర్ 05(క్రైం కౌంటర్ డెస్క్):** ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ 19వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. బుధవారం నాడు విజయవాడ లోని రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఆంజనేయులు ఫెడరేషన్ రాష్ట్ర-జిల్లా నాయకులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలుతెలిపారు. ఫెడరేషన్ ఏర్పాటుఅయిన నాటి అనుభవాలను సభ్యులతో పంచుకున్నారు.అనంతరం ఏపీ డాబాల్యూ జె ఎఫ్ జర్నలిస్ట్ లకు అండగా ఉంటుందని జర్నలిస్ట్ లు వారి హక్కులను కాపాడుకోవాలని సూచించారు. ఈ కారిక్రమం అనంతరం రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ నూతన డైరెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన 'కేఎస్ విశ్వనాథన్' ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందిస్తూ అభినందనలు తెలిపారు ఫెడరేషన్ నాయకులు.ఆవిర్భావ దినోత్సవం నాడు సభ్యులను కలవటం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు ఐ %డ%పి ఆర్ డైరెక్టర్ కే ఎస్ విశ్వనాధన్. ఘనంగా నిర్వహించిన ఈ ఆవిర్భావ దినోత్సవ కారిక్రమంలో రాష్ట్ర ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు కే.కలిమి,ప్రధాన కార్యదర్శులు ఎం.బి.నాథన్ మరియు మైలవరం అధ్యక్షులు ఎస్.కే.సల్మాన్,ప్రధాన కార్యదర్శి ఎం.సురేష్ మరియు నందిగామ నియోజకవర్గం నుండి సభ్యుడు నాగులు మీరా తదితరులు పాల్గున్నారు.

# మరమ్మతులకు ప్రతిపాదించిన అనంతగిరి మండలంలోని ఓ చెక్‌డ్యామ్



**గతేడాది రెండు విడతలుగా రూ.20.11 కోట్లతో పనులు**
**గత వైసీపీ ప్రభుత్వంలో సాగునీటి రంగం పూర్తిగా నిర్లక్ష్యం**
**కూటమి ప్రభుత్వంలో పునరుజ్జీవం**
**కలెక్టర్ చొరవతో చెక్‌డ్యామ్‌లు, మినీ రిజర్వాయర్ల మరమ్మతులకు మోక్షం**

మన్యంలోని సాగునీటి వనరులకు జీవం పోసేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు ముమ్మరం చేసింది. ఏజెన్సీలో 321 సాగునీటి వనరులకు మరమ్మతులు చేపట్టి 14 వేల 979 ఎకరాల్లో ఆయకట్టుకు సాగునీరందించేందుకు ఈ ఏడాది ప్రతిపాదనలు చేశారు. ఏజెన్సీలోని చెక్‌డ్యామ్‌లు, మినీ రిజర్వాయర్లకు మరమ్మతులు చేపట్టేందుకు కలెక్టర్ ఏఎస్ దినేశ్‌కుమార్ ప్రత్యేక చొరవ తీసుకుని ఇప్పటికే రెండు విడతలుగా 136 వనరులకు మరమ్మతులు చేసేందుకు రూ.20 కోట్ల 11 లక్షలను మంజూరు చేశారు. తాజాగా రూ.77 కోట్ల 11 లక్షలతో మరికొన్నింటిని అభివృద్ధి చేయాలని భావిస్తున్నారు.

గిరిజన ప్రాంతంలో సాగునీటి వనరులపై గత వైసీపీ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యాన్ని ప్రదర్శించింది. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న ఐదేళ్లలో ఏజెన్సీలోని సాగునీటి రంగానికి ఒక్క రూపాయి కేటాయించకపోవడం గమనార్హం. ఏజెన్సీ పదకొండు మండలాల పరిధిలో 1,566 చిన్న తరహా సాగునీటి(చెక్ డ్యామ్‌లు) వనరులున్నాయి. వాటి పరిధిలో 66 వేల ఎకరాల్లో ఆయకట్టుకు సాగునీరు అందుతున్నది. అయితే ఆయా సాగునీటి వనరులు ఏడాది విడిచి ఏడాదికోమారు మరమ్మతులకు గురవుతుంటాయి. ఫలితంగా సాగునీరు పంట పొలాలకు అందకుండా వృథాగా పోతుంటాయి. ఈ తరుణంలో ఆయా సాగునీటి వనరులకు అవసరమైన మరమ్మతులను చిన్నతరహా సాగునీటి పారుదల శాఖ అధికారులు చేపడతారు. కానీ వైసీపీ ప్రభుత్వం అందుకు అనుగుణంగా నిధులు మంజూరు చేయకపోవడంతో ఏజెన్సీలో సగానికి పైగా సాగునీటి వనరులు మరమ్మతులకు గురయ్యాయి.

గతంలో ఎమ్మెల్యేకు రూ.20 కోట్లు కేటాయించినా దక్కని ఫలితం

వైసీపీ ప్రభుత్వం ఒక అసెంబ్లీ స్థానం పరిధిలో ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు రూ.20 కోట్లు కేటాయించినా, వాటిలో సైతం సాగునీటి వనరుల మరమ్మతులకు ఒక్క రూపాయి వెచ్చించలేదు. నియోజకవర్గానికి కేటాయించిన మొత్తం నిధులను కేవలం మెటల్ రోడ్డు, సీసీరోడ్డు, డ్రైనేజీల నిర్మాణాలకు మాత్రమే కేటాయించారు. దీంతో గిరిజన రైతులు కేవలం వర్షాధారంగానే వ్యవసాయాన్ని చేయాల్సిన పరిస్థితి వైసీపీ హయాంలో కొనసాగింది.

తాజా 321 వనరుల మరమ్మతులకు రూ.77 కోట్లతో ప్రతిపాదనలు

మన్యంలో ఈ ఏడాది 321 సాగునీటి వనరులకు మరమ్మతులు చేపట్టి, వాటి కింద ఉన్న 14 వేల 979 ఎకరాల్లోని ఆయకట్టుకు సాగునీటిని అందించాలని నిర్ణయించారు. అందుకు గాను రూ.77 కోట్ల 11 అంచనా వ్యయంతో ప్రతిపాదనలు రూపొందించి చిన్ననీటి పారుదల శాఖాధికారులు కలెక్టర్ దినేశ్‌కుమార్‌కు ప్రతిపాదనలు సమర్పించారు. గతేడాది రెండు విడతల్లో రూ.20.11 కోట్లు మంజూరు ఏజెన్సీలో సాగునీటి వనరులకు జీవం పోయాలనే ఆలోచనతో జాతీయ ఉపాధి పథకం ద్వారా ఏజెన్సీలోని 136 చెక్‌డ్యామ్‌లు/మినీ రిజర్వాయర్‌లకు మరమ్మతులు చేపట్టేందుకు కలెక్టర్ ఏఎస్.దినేశ్‌కుమార్ గతేడాది రెండు విడతలుగా రూ.20 కోట్ల 11 లక్షలు మంజూరు చేశారు. తొలి విడతలో రూ.12 కోట్ల వ్యయంతో 71 పనులు మంజూరు కాగా, రెండో విడతలో రూ.8 కోట్ల 11 లక్షలతో 65 పనులను మంజూరు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గిరిజన ప్రాంతంలో సాగునీటి వనరులకు మోక్షం కలగడంపై గిరిజన రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .H NO : 21-119, WEST IBRAHIMPATNAM, KRISHNA, ANDHRA PRADESH - 521456.. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2844. Ph:9849707349 . email:kvp6858@gmail.com.